శ్రీ వాలాలస్వామి సోమేశ్వర స్వామి వారు స్వయంవ్యక్తముగా అవతరించినారు అన్నా
డిక వున్నది. తదనంతరం కలియుగ ప్రవేశమయిన తరువాత యీస్థలమందు గ్రామమయి
పర్చి వేటూరు అనే పాదికవచ్చినది. శాలివాహనశకం ప్రవేశమయిన తరువాత తన...

శ్రీమన్ మహామండలేశ్వర త్రిభువనబిరుదు లంకెన్న మనేల ఆలుమందల కబావల్లి దేవ
చోడమహారాజులు ప్రభుత్వం చేసేటప్పుడు, పైన వ్రాశిన వల్లి క్షేత్రేశ్వర స్వామి వారికి
ఆలయమంటపములు కట్టించి స్వస్తిశ్రీ శక వర్షంబులు ౧౧౦ అగునేటి సౌమ్యనామ సం
వత్సర జ్యేష్ఠ బహుళ శుక్రవారం(ద)నము వేలూరి మూలస్థానేశ్వరదేవరకు ఇచ్చిన ధర్మశాసనం.
కొండవీటి సీమ వంకు చెల్లే వేలూరు గ్రామం వ సోమేశ్వరదేవరకు చెల్లిన సీమ
మూడు పుట్ల భూవృత్తి పన్ను కట్టము కానిక ధారబోసి సమర్పిస్తిమి అని ఈ ప్రకారంగా ఈ
తద్ధర్మంబులు శాసనస్తంభంబుల మీద లిఖింప చేశినారు. ఆయుపవర్ధిల శ్రీమన్మహామం
డలేశ్వర పరిచ్ఛేదరి — మహారాజులు ప్రభుత్వానికి వచ్చి స్వస్తిశ్రీ శకవర్షంబులు ... ౧
39. త్రాయణ సంక్రాంతి తిథియందు వేలూరు మూలస్థానేశ్వరదేవరకు నావిబలి అర్చనాదులకు
పెట్టిన వృత్తులు ౩ ౧౨ క ఇస్తూ నాయపతి సూరేశ్వర పండిత పుత్రులు సోమనాథు, అతని పు
త్రానుపాత్రము యప్పుడు ఆరాధించువారు. ఈ విధి ప్రకారంగా స్థానాధిపతిపరం చేసినారు.
తదనంతరం స్వస్తి సమధిగత పంచమహాశబ్ద మండలేశ్వర కానిపాకపుర వరా
ధీశ్వర చలమర్తిగండ, స్వస్తి చతుస్సముద్ర వలయితాఖిల వసుంధరా పరిపాలిత శ్రీమం
త్రి నయ ప్రసాదా సాదిత కృష్ణవేణ్ణానది దక్షిణ షట్సహస్ర గ్రామావని వల్లభాభయ
లాంఛన ద్విజ చోళ రాజ్య సామంత మదానేక పద్మ సేంద్ర విభవా మరేంద్ర గండరగండ
గండభేరుండ జగమే ముగ్గంధ వన్నిమూ తొంత, శ్రీమన్మహామండలేశ్వర పరిచ్ఛేద నభమరా
జులు కామాయ్యనైన కుసుమరాజులు సమస్త బిరుదాంకితంబులు ప్రనిధి రూపిరిచి దేవస్వామివారి
కి సకలోత్సవములు చేయించి పూర్వపువారు కాలమందు అనేకబ్రాహ్మణులకు సర్వస్వమ
బులు ఇచ్చి, తదేత ధర్మంబులు శాసనం మీద లిఖింప చేశినారు.
తదనంతరం శ్రీ గజపతి, నరపతి, అశ్వపతి, అనేవి మహారాజసింహాసనం ...

గామే పర్త్యవి. ఇందులో గజపతి సింహాసనస్థులైన విశ్వంభరదేవ ప్రభువులై పన్నెండు సంవ
త్సరములు ప్రభుత్వం చేసిన మీదట ఇతని కొమారుడైన గణపతిదేవ మహారాజులుగా
రాజ్యం వహించి ప్రభుత్వం చేస్తూ వుండగా. వీరి వద్ద వుండిన మహాప్రధానులున్నూ అయిన
గోపరాజు రామన్న శాలివాహన శకం ౧౦౬౮ అగునేటి రక్తాక్షినామ సంవత్సర భాద్ర
పద బ ౩౦. అంగారక వారం సూర్యగ్రహణ పుణ్యకాలమందు ప్రభువు దగ్గిర దానం పట్టి
౪౦ సమస్తమైన విద్వాంసులకు గ్రామకరణీకం మిరాశీ నిర్ణయించియుండగా. ఈ వేలూరు గ్రా
మం వెలనాడు కౌండిన్యస గోత్రులైన అబ్బరాజు వారి సంప్రతి ౧. ఈ గోత్రీకులైన హొత్తు
రివారి సంప్రతి. కాశ్యప గోత్రులైన మన్నం వారి సంప్రతి ౧. యాజ్ఞవల్కులైన పొట్లూరు
జువారి సంప్రతి. వెరసి నాలుగు సంప్రతులు. ఇంటికి మూరు కుంచెళ్ల భూమికి పన్నెండు కుం
చెళ్ల స్వరభూమి చొప్పున ఇనామున్ను, ధాన్యంలో గరిసె ౧ కి తూమెడు చొ... ల రుసుమున్ను వేరే
... చ పలుచొ. దేవస్వమ్మున్ను పెండ్లికట్నాలు బ్రాహ్మణులకు యిచ్చు కానా ఇతరవ
ర్ణాలకు ౧ కి చొప్పున వెను. మాన్యమాన్యాయం ౧ కి ప... చొప్పున పత్రిని ఇవ్వక
గాని నిర్ణయించి మిరాశీ ఇచ్చినారుగనుక తదాది మొదలుకొని తత్పుత్రపౌత్రులైన వారు మిరా
శీ అనుభవిస్తూ వున్నారు. తదాది మొదలుకొని కోటభీమరాజు దేశం ఆక్రమించుకొ
ని ప్రభుత్వం చేస్తూ వుండగా, చోళదేశాధీశ్వరుడైన కులోత్తుంగ చోళరాజు ఈ దేశా
నికి వచ్చి భీమరాజును వోడించి కొన్ని సంవత్సరములు ప్రభుత్వం చేసిన మీదట క్రమ
మకొండ సింహాసనాధీశ్వరుడైన ప్రతాపరుద్రదేవ మహారాజులు ప్రభుత్వం శాలివాహన
సం ౧౨౪౦ వరకు జరిగిన మీదట రెడ్ల ప్రభుత్వములో ఈ గ్రామానికి పశ్చిమ పార్శ్వమందు
చిల్లుస్థలంక ... కేశవస్వామి వారిని ప్రతిష్ఠ చేసి నిత్యనైవేద్య దీపారాధనలకు జరు
గవలందులకు పుట్టెడు భూమి ఇనాము ఇచ్చినారు.

శాలివాహనం ౧౩౪౦ వరకు ప్రభుత్వం జరిగిన మీదట గజపతులు దేశం ఆక్రమించు
కొని ప్రభుత్వం చేసే యడల మజ్జూకూరి కాపు అయిన కందిమళ్ళ బంట్లు అదే తేతనికి
పైన వ్రాసిన సోమేశ్వర స్వామియందు మాలాంచకంగాంగి ఆలయం జీర్ణోద్ధారం చేయించి పు
41 నఃప్రతిష్ఠ చేసినారు. తదనంతరం కటక ప్రభుత్వములో నరపతి సింహాసనస్థుడై శ్రీ
వీరప్రతాప కృష్ణదేవరాయలు విజయనగరమందు రత్నసింహాసనారూఢుండై ప్రభుత్వం
చేస్తూవుండి పైన వ్రాసిన గజపతి వారిని జయించి దేశం ఆక్రమించుకొని రాజ్యం చేసేటప్పు
డు స్వస్తిశ్రీ శకవర్షంబులు .... అగునేటి శ్రీముఖ సంవత్సర కార్తీక శు ౧౧ శుక్రవారం ॥—

శ్రీ వీరప్రతాప శ్రీకృష్ణదేవరాయలు పృథ్వీసామ్రాజ్యం చేయుచుండగాను-
వేలూరు సోమేశ్వర మహాలింగానికి శ్రీకేశవరాయునికి కౌశిక గోత్ర ఆపస్తంబ సూత్రులైన
నాదింట్ల తిమ్మరాజుగారి కొమారుడైన గోపన్నగారు యిచ్చిన భూదానం ధర్మశాసనపత్రి
కె క్రమమెట్లన్నను. శ్రీమహాప్రధాన సాళ్వ తిమ్మరుసు అయ్యవారు మాకు రాయంకారా
నకు పాలించిన మర్యాదింపగా కొండవీటి సీమలోని వేలూరి గ్రామానకు యిచ్చిన క్షేత్రం —

మూలస్థాన సోమేశ్వరునికి ఖం ౧. కేశవరాయునికి ఖం ౧. విఘ్నేశ్వరునికి ఖం
డి ౧. వీరభద్రునికి ఖండి ౧. వెరసి క్షేత్రములు ఖ ౪ అంగవైభోగాలకు సమర్పించితిం
ము పండిన నానాధాన్యములు స్వామివారలకు ఆరగింపు చేయించి యీ గ్రామానకు
రణాలు అయిన అబ్బరాజు వారి సంప్రతికి కేసరపాటి క్షేత్రం ఖం ౧౹౦ పొత్తూరివారి-
సంప్రతి బాబతు ... యీ ప్రకారం నిర్ణయించినాము. అప్పరుసు గారు ప్రభుత్వం
చేసిరి. శాలివాహనం ౧౪౪౩ అగునేటి శ్రీభావ సంవత్సర శ్రావణ శు ౧౧ సోమవారం నా
42 . వేలూరి చెన్నకేశవస్వామి వారి భోగమునకు పమ్ము అబ్బరాజు వేంకటనారాయణ కట్టించి
నాడు గణకసూరనార్య అబ్బానాయుడు గారి ప్రభుత్వములో అయిదుకుంచాల్లు భూ...

ఇనాము యిచ్చినారు. కృష్ణరాయలు, అచ్యుతరాయలు, సదాశివరాయలు, శాలివా
హన శకం ౧౪౦౦ వరకు ధర్మవంతులైన వీరి దేవబ్రాహ్మణ వృత్తులు నిరా
టంకముగా జరిగిస్తూ ప్రభుత్వం చేసినారు. శాలివాహన శకం ౧౪౯౧ వ శకములో కర్ణా
టక పాదుషాహి అయిన శ్రీరంగరాయలు నుజయించి మలిక్ ఇభరాం పాదుషాహా
గు యీరాష్ట్రం ఆక్రమించుకొని కొండవీటి దుర్గం పుచ్చుకొన్నారు. గనుక ఆప్పట్లో
శ్రీస్వామివారికి పూర్వపు రాజులు నిర్ణయం జప్తు చేసుకొని సర్వంగా చేసిన సర్వమా
న్యములు —. ౧. శ్రీ మూలస్వామి సోమేశ్వర స్వామివారికి —.
౧. శ్రీ కేశవస్వామి వారికి — ౧. శ్రీ వీరభద్రస్వామివారికి — —
శాస్త్రకారంగా నిర్ణయించి అధికారం చేస్తూ కొండవీటి సీమ సమతుబంద.
చేస్తేందు రాష్ట్రవంశా దింట్ల సముతులో దాఖలు చేసి సముతు ఆమోలు చవుద
లు దేవస్థానాలు పరంగా ఆ మాని మాన్యములు జరిగించేటందుకు శాలివాహన
౧౫౦౬ అక్షయ సంవత్సరమందు సంభవించిన క్షామం చేత ముదేవస్థానము
లు అర్చనాదులు జరగక శిథిలపడ్డవి. శ్రీ ౧౭౧౭ శాలి గాయతు కొండవీటి సీమ
౪౩ వట్టి చేసి జమీందార్లు పంచుకునేటప్పుడు గ్రామము నుల్లరు — రాయుడైన మోసూరు వెం
కన్నపంతులు వారి వంట్లలో పల్లె చెలులు లూరు పాడు తాలూకా వున్నదిగనుక వేంకటే
శం పంతులు అధికారం చేస్తూ ఆ ధర్మాలందరను గురించి వేలూరు పెద్ద రా తొమ్మిది -
గ్రామములు వారిచే తిప్పి పద్మనాభునికి విక్రయించినారు. గ్రామములు —

౧. కసుబ వేలూరు — ౧ — యతిరాజ — ౧ రుద్రపల్లి —
౧. సోల్ — — ౧. చిరుమామిళ్ళు ౧. కొమ్మూరు —.
౧. గోవిందపురం — . . ౧. జలుసకొప్పురం ౧. [illegible]

ఈ యీ మిన్నది గ్రామాదులు మఖా చేసి వేలూరు మఖా అని పేరుపెట్టి పద్మనాభునిం
గారికి ఇచ్చిరి గనుక, పద్మనాభునింగారు, చంద్రవతాళి గారు, పెదరామలింగన్నగారు, నరసన్న
గారు, సూరన్న గారు, చినసూరన్న గారు, చినరామలింగన్నగారు, జగ్గయ్యగారు, రామన్నగా
రు ప్రభుత్వములు చేస్తూ వుండగా సన్ ౧౧౮౧ ఫసలీలో మజుకూరి మిరాశి దారులైన అ
బ్బరాజు నరసింహ రాయుడు ఈ గ్రామంలో వుండి మూలస్థానం సోమేశ్వర స్వామి వారి
ఆలయము జీర్ణోద్ధారం చేయించి శ్రీ స్వామి వారిని పునఃప్రతిష్ఠ చేసినారు గనుక ఆది
మొదలు నిత్యనైవేద్యదీపారాధనలు.

44 కైఫియ్యతు మ॥ దంమ్మాలపాడు పం॥ బెల్లంకొండ ఇలాకె ముల్రాజు వేంకటనరసిం
హా రావు జమీందారు సన్ ౧౨౨౨ ఫసలీ బహుధాన్య నామ సంవత్సరం - - - - - - మ
జుకూరు కరణాలు దమ్మాలపాటి సూరపరాజు తెచ్చియ్యి సంవత్సరములు గల అనుగ్రాణ

పూర్వం ఈ గ్రామానికి ధర్మపురం అనే నామంకలిగి వుండెను। గణపతిసిం
హాసనస్థులైన గణపద్దేవ మహారాజులుంగారు రాజ్యం చేసే యెడల వారి వద్ద వుండే
మహా ప్రధానుడైన గోపరాజు రామన్న మిరాశిలు వుద్ధరించియడే। ఈ గ్రామానికి
మల్లపురాజు అనే వెలనాటి నియోగికి మిరాశియిచ్చినారు గనుక, వారి వంశస్థులు అ
నుభవిస్తూ వున్నారు। తదనంతరం క్రిమికంఠ చోళ మహారాజులుంన్నూ మాహాత్మ్యనివా
రణార్థమై తీర్థయాత్రలు చేస్తూ నిత్యం శివలింగ ప్రతిష్ఠ చేస్తూ యీ స్థలానికి వచ్చి
ఈ గ్రామమధ్యమందు శంభులింగ స్వామి వారు అనే శివస్థలం కట్టించి పూజాదీపములు
45. జరిగించినారు. తదాదిగానకు ౧౦౦౦ వరకు వద్దిరెడ్డి ప్రభుత్వం జరిగిన మీదట
ను కర్ణాటక ప్రభుత్వములో శ్రీ మన్మహా మండలేశ్వర శ్రీరంగరాయదేవ మహారాయలు
ప్రభుత్వం చేస్తూ యీ గ్రామం బస్తీచేసి పేట కట్టించి ఈ గ్రామంలో దేవాలయమున్నూ

సోమేశ్వర స్వామి అనే లింగ మూర్తిని ప్రతిష్ఠ చేశారు.—

తదనంతరం మొగలాయి ప్రభుత్వములో ముదికి విభాగం గోలుకొండవారా
రు ఈ దేశం ఆక్రమించుకొని సముతుబంది పరగణాలని నరంజించేయుటకు ఈల్లాయం
బెల్లంకొండ పరగణాలో గ్రామాలు చేశి పరగణాదేశ పాండ్యాలు ఆ తాల్లూకాగా అవరా
చేమూ స్థలం స్వతంత్ర జరిగించుకొంటూ వచ్చినారు. తదనంతరం తాలూకాగా రాడిగాల
లో ఈ పరగణా యిలాకాలో ఉన్న పల్లెలకి మొఖాసా గాయి నాయక వారు కొన్ని
సంవత్సరములు మొఖాసా అనుభవించిన మీదట ఈ పరగణా మల్లాది మల్లరాజు
జగ్గన్న గారు జమీ సంపాదించుకొని జంగన్న గారు, పెదసూరన్న గారు, పెదరామరాయ
లింగారు, నీలాద్రి రాయలింగారు, కొండలరాయలింగారు, సూరన్న గారు, చినరామ
రాయలింగారు, వేంకట నరసింహ రాయలింగారు పెద రంగారాయలింగారు ప్రభుత్వం
చేసిన మీదట వేంకట నరసింహ రాయలింగారి కుమారుడైన వేంకట రంగారాయనిం.
గారు సన్ 1221 ఫసలీ వరకు ప్రభుత్వం చేస్తూ వున్నారు.— — — —.

46. కైఫియ్యతు - మండవరం తాలూకా రామానుజులకె— —

రాజా వేంకట రంగారావు సన్ 1221 ఫసలి మజుకూరిలో వ్రాయించినాయి (వ్రాసి)
పూర్వం నుంచి ఈ గ్రామానికి మండవరం అనే పేరుక వున్నది. శాలివాహన
శకం 1౪౫౧ ప్రమాదీచ విక్రమ సంవత్సర కార్తీక శు॥ పూర్ణిమ పంచముంగు తుంగభద్రా
నదీతీర మందున శ్రీ విరూపాక్ష స్వామివారి సన్నిధానమందు, ఆపస్తంబ సూత్రులు
న్ను యజుశ్శాఖాధ్యాయనులు న్ను, కౌండిన్యగోత్రులు న్ను, యజనాదిషట్కర్మ
నిరతులైన వేంకటేశ్వర ప్రభులకి శ్రీమద్రాజాధిరాజ రాజపరమేశ్వర
శ్రీ వీరప్రతాప కృష్ణదేవ మహారాయలుంగారు కొండవీటి రాజ్యములో

గుండవరం శ్రీరంగభట్ల మాదులు అష్టభోగ సహితంగా దానధారాపూర్వకముగా అగ్ర-
హారములుగా సమర్పించి తామ్రశాసనాలు లిఖింపజేసి ధారాదత్తములుగావించి-
నారు. అనుక వేంకటేశ్వరావధానులు విజయనగరాన్నుంచి వచ్చి కుటుంబయుక్తము-
గా అగ్నిహోత్రములతో కూడా గొదవర్తి గుండవరం అగ్రహారంలో ప్రవేశించి యజ్ఞ-
యాగానుష్ఠాన సత్రయాగములు జరుపుతూ నిరతాన్నదానపరులై సదరగ్రామ కంటకాయ-
ముగా లవానం ౧౫౦౦ శకం వరకు కృష్ణరాయలు, అచ్యుతరాయలు, సదాశివ-
రాయలు, రామరాయలు, శ్రీరంగరాయలు, వారి ప్రభుత్వం వరకు అనుభవించినా-
తదనంతరం దేశం మ్లేచ్ఛాక్రాంతమాయెను. అనుకపైనవారైన వేంకటే-
శ్వర అవధానుల కొమారుడైన అన్నప్ప అవధానులు ఆయన కొమారుడు వేం-
కటనారాయణుడు. ఈయన కొమారుడు వెంకప్పయ్య. వేంకటనారాయణ వారు
లవారు షహా అయిన మల్కిభరాం సుల్తాను అబ్దుల్లా తానీషా అలంగీరు మొ-
దలైన శాసనపత్రికలు సమర్పించి అవిచ్ఛిన్నంగా జరిగించినారు. సదరగ్రామ వెలుగా-
47 యి ఆరంభములో ఈ గ్రామము రెండున్నర గుంటూరు సముతులో దాఖలు చేసినారు.
క్రీస్తు ౧౭౭౭ ఫసలీలో కొండవీటి సమ వరం.. వంటి చేసి జమీందారుల్ పంచిపె-
ట్టినప్పుడు ఈ గ్రామము వీరిపల్లె తాలూకాలో దాఖలు అయి రమణయ్య మాణిక్యా-
రాయునింగారి వంతు వచ్చినది. అనుక రమణయ్య వారు లక్ష్మారాయనింగారు ప్రభుత్వం
చేస్తూ పైనవారిని అగ్రహారీకులపైన క్రిష్ణమ్మ.... ఈ అగ్రహారాలకు సొంతగ కి
అయిదువగ వారు - - యుంబూష్పన నిర్ణయించినారు. అనుక రమణయ్యగా-
రు వల్లన్నగారు, సీతన్నగారు, గోపన్నగారు, సదరగ్రామ ఫసలీలు గాయతో స్థ ౧౨౧౯
ఫసలీ వరకు అగ్రహారాలు జరిగించినారు.

తదనంతరం పైన వ్రాసిన సీతన్నగారి కొమారుడైన జగ్గన్నగారు ప్రభుత్వా
నకు వచ్చిరి గనుక వారిది వాను ఉయిన కోటంరాజు వెంకన్నపంతులు అగ్రహారీకుల
మీద గిట్టుబడి లేక ను ఉత్రవార ముయిన దివకుంటాచే నివారంగ నుక సదరహీ అగ్రహా
రీకులు కరణీకే యజమానత్వంలో వుంటూ వుండిరి। సదరహీంస్థ సలీ పగారి యతిస్స గ్రస్తు
షసలీ వరకు జగ్గన్నగారు ప్రభుత్వం చేస్తూ వుండగా, ఇతని తమ్ముడైన తిరుపతిరా
యణింగారు కలత పడి తాలూకా రం పట్టం పంచుకునే యడల గంటవరం అగ్రహా
రం కొట్టూరి తాలూకాలో గ్రామాలు అంటు, తిరుపతి రాయణింగారి వంతుకు వచ్చి
నీ( గారి వద్దు వంతు త్తరరేపల్లె తాలూకా క్రింద జగన్నరాయణింగారు ప్రభుత్వం చే
సిన మీద టంగటూరయిన కొమారుడయిన భావన్నారాయణింగారు ప్రభుత్వా
కు వచ్చి సదరహీ గ్రామంలో ప్రభవ సంవత్సరమందు ఆలయం కట్టించి మల్లేశ్వరుడనే
లింగమూర్తిని ప్రతిష్ఠ చేశి చెబ్రోలు మోగావందం ... పూజారిని అర్చకత్వా
నికి నియమించి యీ దేవునికి నిత్యనైవేద్య దీపారాధనలు జరగగలందులకు కుంట
ల పొలం ఇనాం ఇప్పించి గాయగనుక జరుగుతూ వున్నది।

48. కాళయుక్తి నామ సంవత్సరములో మబుకూరి కాపు ఉయిన మంగెన
కొంతప్ప అనే ఉతను గ్రామమధ్యమందు విష్ణుస్థలం కట్టించి శ్రీవేణుగోపాలస్వామివా
రి ని ప్రతిష్ఠ చేశి పసులూరి వేంకయ్య అనే వైష్ణవ సుబ్బ్ని అర్చకత్వానికి నియమించి యీ
దేవునికి నిత్యనైవేద్య దీపారాధనలకు కుంటల పొలం ఇనాం ఇచ్చినారు, తిరుపతి
రాయణింగారి ప్రభుత్వం వచ్చిన మీదట సదరహీ నిర్ణయం ప్రకారం దేవబ్రాహ్మ
ణ వృత్తులు జరిగిస్తూ వచ్చినారు। తదనంతరం ఈయన కొమారుడయిన వెంకట్రా
మాయణింగారు, సీతన్నారావు వేరుస్నే ఉర్రంట షసలీ వరకు ప్రభుత్వం చే...

సంతతి లేక పోయినందున స్వ॥ 1511 శక సంవత్సరము నుండి పాలకొండ
బిలీసుంపులో వారు యేలించేయుండినారు। తరువాత గాజులలాగా గెంటే యిడుగా
రాయుడింగారు కాను కొంత నిసగగము శకసంవత్సరం 1511 సంవత్సరం
ప్రభుత్వం చేస్తూ వున్నారు॥

49- కైవల్యమున మొ॥ వేంకటప్పనాయుడు సంస్థానాధిపతులైనారు యిట్లా తల్లి
సహాయముతో జాన్సనగరు 1511 శకసం॥ మొదలుకొని కరణాలు-
దేవళ్లరాజు తిప్పన్న గారు గాజుల ...

పూర్వం నుంచి ఈ గ్రామానకు బంగారు ... తరువాత
కొన్ని సంవత్సరములకు కుళోత్తుంగ చోళ మహారాజు ఈ దేశ ప్రభుత్వం చేస్తూ వుండి ఈ
గ్రామ మధ్యమందు ఆలయం కట్టించి శ్రీ వేంకటేశ్వర స్వామి ప్రతిష్ఠ చేసి నాలుగు
వందల గ్రామ శాసనం ఇచ్చినాడు. తరువాత కొన్ని సంవత్సరములు రాజ్యం చేసిన తరువాత గజపతి సిం
హాసనస్థుడైన గజపతి దేవ మహారాజు ప్రభుత్వం చేస్తూ మండలాధిపతులుగా
నగోపరాజు గారు మన్నె సర్దారులు నిర్ణయించి యుండగా కొండపల్లి గోత్రులు
స్తంభ సూత్రులు అయిన సంప్రదాయానికి ... నియమించి
నారు గనుక తత్సంతతి వారు పరంపరా అనుభవిస్తూ వున్నారు. ...
భృత్వం జరిగినప్పుడు ... ప్రభుత్వములో బారామహల్ ...
దాలు నియమించి యుండగా మజుకూరి కరణాలు అయిన సంప్రదాయానికి కొండవీటి
స్థలం కరణీకపు హోదాలు ... గనుక నాగులపేరెంట ... వల్ల ...
శిష్ట సంపన్నులై యుండగా సుదురు ... అంతట ... స్తంభన
జలస్తంభన గరుడ ... మొదలైన విద్యలు సత్రం ...

వారి వద్ద నౌకరీ వుండి వారికి తన విద్యలు యావత్తూ చూపుతూ వుండి వతనా కతాలమందు-
అప్రమాణాంచేతను, కుటిలవిద్యచేతను, కారుమద్దు గ్రామ వారిని మెప్పించి వారి స్థళ
కరణీకం సంపాదించినాడు గనుక సదరహీ సంపటి వారు గ్రామకరణీకపు మొదాలులో
50 నే వుండి వున్నారు. యిప్పట్లో యి జ్యాంయు అనేవాడు గ్రామమధ్యమందు విస్తార
మైన కోనేరు త్రవ్వించి జలస్తంభన భావి అనే పేరుపెట్టి ఆ భావిలో ప్రతి నిత్యము జ
లస్తంభన సాధనం చేస్తూ వుండేదట. ఇప్పుడు ఆ స్థళానికి జలస్తంభనభావి అని వా
డుకొంటూ వున్నారు. శ్లో ౧౨౨౨ష సలీలో కొండవీటి సీమ జమీందారులకు పంపి పెట్టి
యున్న కొండవీటి సీమ సామంతులయిన కటికనేటి వారు తాళ్లూరు వగైరామేము
గ్రామాదులు వుద్దాలచేసి వాశిరెడ్డి పద్మనాభునింగారి తాలూకాలో పోయి కొలిచేసివా
రికి వారికి జాగీరుకింద ఇచ్చినారు గనుక అప్పట్లో యీ గ్రామం తాళ్లూరి పల్లెలో దాఖలు
అయి కటికనేని వారికి కొన్నిదినాలు జాగీరుకింద చెల్లుతూ వచ్చినది.

తదనంతరం వాశిరెడ్డి పద్మనాభునింగారు తమ వంతులో దాఖలు చేసు
కొని వారున్నవాని తమ్ముడైన చంద్రమౌళిగారు, పెదరామలింగన్నగారు, నరసన్నగా
రు, సూరన్నగారు, చిన్ననరసన్నగారు, చినరామలింగన్నగారు, జగ్గన్నగారు, రామన్న
గారు అధికారం చేసిన మీదట జగ్గన్నగారి కొమారుడైన రాజా వాశిరెడ్డి వేంకటాద్రి నాయు
నింగారు అధికారం చేస్తూ వుండేంతవరకు ౧ సిద్ధార్థినామ సంవత్సరములో మజుకూరి
మిరాశీదారుడయిన పాపరాజు గ్రామానికి తూర్పుపార్శ్వమందున ఆలయం కట్టి ఆంజనేయ
స్వామివారిని ప్రతిష్టచేసి పూజించడానకు పెరుంబూదూరు కేశవాచార్యులు అనే వాం
చరాత్మున్ని నియమించి వేంకటాద్రినాయనింగారి లోచెప్పి నిత్యనైవేద్యదీపారాధన
లు జరగగలందులకు ఆరుకుంచల ఇనాం భూమి ఇప్పించినారు.

... వారికి శ్రీ వేంకటాద్రి నాయనింగారి ప్రభుత్వం జరిగినపిమ్మట తత్పుత్రు లయిన జగన్నాథబాబు అధికారం చేస్తూ వున్నారు. పూర్వం మందిరాలు స్వాములవారికు సత్కారం చేస్తూ వుంటారు.

51 కైఫియ్యతు మౌజె సంతగుడిపాడు. వినుకొండ ముల్కీ తాలూకె వంగ్లూరులో మలరాజు వేంకట గుండారావు జమీందారు సన్ 1212 ఫసలీలో మజుకూరు దికరణాలు ... వేంకటరామయ్య రఘుపతిరాజు వ్రాయించినది —

పూర్వం ఈస్థలమందు విస్తారం అరణ్యప్రదేశంగా వుండగా కొన్ని సంవత్సరము లకు ప్రౌఢదేవరాయలు పృథివీసామ్రాజ్యం చేయుచున్నప్పుడు మార్గంగా ఈ స్థలానికి వచ్చి వేటాడి దొబ్బలకొట్టివేట తప్పిస్తూ వున్న. ఈ అరణ్యమందు దివ్యమైన సరస్సు వుండగా ఆ సరస్సు వద్దకు వచ్చి దాహం పుచ్చుకొని తృప్తిగా ఇది మహోరమ్యమైన స్థలమని ఆలోచించి ఈ అరణ్యం ఛేదించి గ్రామం నిర్మాణం చేసి సోమసూర్యగోత్రులయినప్పుడు ... కట్టి ఆ సంత వరదర మంత్రులైన పౌండర్యమైన ఆలయం కట్టి గుడిపేశ్వరుడనే లింగమూర్తిని ప్రతిష్ఠ చేసి నందున గ్రామానికి గుడిపాడు అనే నామధేయం అయినది. ఇవతల పేటబ్రహ్మాలు నాగా వశాలగా వున్నది. నిరంతరం సంత సాగుతూ వుండేటందువల్ల సంతగుడిపాడు అని నిర్ణయించి కెక్కెను. తదనంతరం నాయని తాళ్లపాక జంపని అమరపరాజు తమరాణిగా అనే వారికి ఈ గ్రామంలో కూడా ఈ వరగణాలో కొన్ని వూళ్లకు జాగీరు సంపాదించుకొని అను భవిస్తున్నారు. ఈ గ్రామానకు తూర్పున గోపాలస్వామివారి ప్రతిష్ఠ చేసి ఆ తరువాత మయి తిరువేంగడమనే విష్ణునమ్మిని ఇరకోయించి, దానికి ఉత్తరం ఆలయం కట్టించి సోమేశ్వరుడనే లింగమూర్తిని ప్రతిష్ఠ చేసి కొండ పూజ్యపూజాదులు జరుగుచుం డేలా ఇప్పించినట్టుగా తెలియపరచి వున్నది.

తానీషా అలంగీరు సుల్తాను అబ్దుల్లా మహమ్మదు షహోవాది అధికారంలో
గాపురాజావారు వినుకొండ పరగణా జమీ అధికారం చేస్తూ వుండగా, పలురాజా పెద
52. సూరన్న గారు బెల్లంకొండ పరగణాలు జమీ అధికారంచేస్తూన్న రామరాజువారిని
జయించి యీ పరగణాకు తాము జమీ సంపాదించుకొని సూరన్నగారు ఇతని కొమా
రుడయిన పెదరామరాయణింగారు శేలాద్రి రాయణింగారు, కొండల రాయణింగారు,
చినరామరాయణింగారు, చినసూరన్నగారు, చినరామరాయణింగారు, వేంకటన్న సింహా
రాయణింగారు, పెదగుండారాయణింగారు అధికారంచేసిన మీదట వేంకటన్న సింహా
రాయణింగారి కొమారుడైన వేంకట గుండా రాయణింగారు ప్రభుత్వం చేస్తూ వున్నారు—

కైఫియ్యతు మౌ॥ కనపర్తి తాలూకె సత్తెనపల్లి ఇలాకె రాజా -
మానూరి వేంకటరావు పైనరు జమీగారు స్నగ ౧౨౨౧ ఫసలీ.
జుకూరి కరణాలు కనుపర్తి రఘుపతి రాయలు వ్రాయించినది ॥ —

పూర్వం నుంచి యీ గ్రామానికి కనుపర్తి అనే నామధేయం వున్నది. తరువాత కొన్ని సం
వత్సరములకు యీ దేశం జైనాక్రాంతమయి వున్నప్పుడు జైనులు యీ స్థలానికి వచ్చి యీ గ్రా
మం ప్రసిద్ధి చేసి విస్తరింపచేసి ఇందు జైనాలయాలు కట్టించుకొని నాగపురం వున్నట్లు గా జైన
లు వాడుకుంటారు. అందుకు దాఖలా ఇప్పుడు వాండ్లు నాగపురం వున్న జైనపాడు మీ
ద పురాతనమైన పెంకులు, ఇటికెలు, గాజులు, అగుపడుతున్నవి, వర్షాకాలమందు ఆ
53. స్థలమందు వెతికితే పురాతన నాణ్యాలున్ను అగుపడుతున్నవి. అని జైనులు వాడుకొం
టారు. కర్నాటకంలో కృష్ణదేవమహారాయలు ప్రధాని అయిన సాళ్వ తిమ్మరుసు గారు
యీ గ్రామమధ్యమందు శివాలయం కట్టించి శ్రీ సోమేశ్వరస్వామి, శ్రీ రామస్వామి వారిని ప్రతి
ష్ఠ చేసి తమ నాయంకరానకు చెల్లివచ్చే బలుకూరి వారికి తాలూకా గ్రామాలలో—

కాంతభూమి ఖండిత గాసము పెట్టినట్టుగా చెప్పుదురు. అందుకు మరేమి సాధ

నాలదా ఖిలా కనుపించేదు. దేవాలయం మాత్రం వున్నది. శాలివాహనం ౧౪౯౯ శకం వర

కు వడ్డే రెడ్డి కర్ణాటక ప్రభుత్వం జరిగిన మీదట మొగలాయీ ప్రభుత్వము వచ్చినందున

మలాభిభరణ పారుపత్తేదారు దేశం ఆక్రమించుకొని సంతుబంధి పరగణాలు నిర్ణయం

చేయడల గ్రామం నాదెండ్ల సంతులో దాఖలు చేసి చౌదరు దేశపాండ్యాపరంగా అ

మాని మూల్లిం ఇష్టతు జరిగించుకొంటూ వచ్చినారు. సన ౧౧౭౦ ఫసలీలో కొండవీటి

సీమ జమీందారీకు పంచిపెట్టేయడల గ్రామం చిలుకూరి పాటి తాలూకాలో దాఖలు

అయి మృత్యు/జాన్సగరు సర్కారు ము జమీందారుడయిన మా సూరి వెంకన్న పంతులు పం

టులో వచ్చినది గనుక వెంకన్న పంతులు, అప్పాజీ పంతులు, వెంకట్రాయనింగారు, వెంకట

కృష్ణనింగారు ప్రభుత్వం చేసిన మీదట సన్ ౧౧౮౦ ఫసలీలో వెంకటకృష్ణనింగారికి

మారుడైన నరసన్నారావు. అప్పాజీ పంతులకొమారుడైన వెంకటేశంరావు ఉభయులు

అంపకం తాలూకా చేరి సగం పంచుకునేయడల గ్రామం వెంకటేశంరావు వారి వంతు

లో వచ్చి సత్తెనపల్లి తాలూకాలో దాఖలు అయి వెంకటేశంరావు, వెంకటరమ

ణయ్యరావు అప్పాజీ పంతులు ప్రభుత్వం చేసిన మీదట ఇతనికొమారుడయిన

54 వెంకటాద్రాయనింగారు పదిహేడు సంవత్సరముల నుండి జమీలో వున్నారు గను

క వారి కేవలం ఖిఖుతువారి మన్నే జల్ పరంగా గ్రామ నిమూల్లిం ఇష్టతు జరిగించుకుం

టూ వున్నారు॥ —

కైఫియ్యతు మౌ॥ రావిపాడు పరగణె బెల్లంకొండ ఇలాకె వెలలరాజు -

వెంకట గుండారావు జమీందారు ము చెకూరి కరణాలు కోటవరం

జి మల్లపరాజు అనే వారు వ్రాయించినది॥ — — —

పూర్వం నుంచి ఈగ్రామానికి రానిపాడు అనే పాతిక కద్దు. తదనంతరం కొన్ని సంవత్సరములకు శ్రీమితం టంచోళ మహారాజా బాహువర్మ పాత్న్యని వారకార్థమై తీర్థయాత్రయి చేసూన్నా, నిత్యమున్ను శివలింగ ప్రతిష్ట చేసూన్నా, ఈ స్థలానికి వచ్చి గోతుంగభద్రా నదీతీరమందున స్నానం చేసి ఈ తీరమందున ఆలయం కట్టించి శివలింగ ప్రతిష్ట చేసి షోడశ మహాదానములున్ను చేసి కృష్ణవేణి సాగరసంగమస్థానానికి తర్లి వెళ్ళినారని జైనులు వాడుకొంటూరు. ఇందుకు దాఖలాగా దేవాలయం ముందర స్తంభం మీద లిఖించబడి వున్నది. ఆయా వ్రాత భిన్నమయి శిథిలమై పోయి వున్నది. —

55 ఇప్పుడున్ను సదరహీ చోళ కులతి వల్లి ప్రతిష్ట చేయబడ్డ శివాలయానికి .. వింత్రల పాలం నిత్యనైవేద్య దీపారాధనలకు జరుగుతూ వున్నది. గజపతి వంశస్థులయిన గజపతిదేవ మహారాజులుం .. పరంపరా కరణీకపు మిరాశీలు పంచుకునేయడల ఈగ్రామానికి కౌండిన్యస గోత్రులయిన అవురారి ఆనే త్రాయవేలనియోగికి యేకభోగంగా మిరాశీ యిచ్చినారు గనుక, తద్వంశీకులు అనుభవిస్తూ వున్నారు. మొగలాయిపారు ఈదేశం ఆక్రమించుకొని ప్రభుత్వం చేసేయడల ఈగ్రామం లోయున పల్లివారికి జాగీరు యిచ్చినారు గనుక వారు కొన్ని సంవత్సరములు జాగీరు అనుభవించిన మీదట మలరాజు జగ్గన్నగారు ఈపరగణాకు జమీందారీ పోట్టు చేసుకొని జగ్గన్నగారు సూరన్నగారు ఇతనికొమారుడు పెదరామరావు, నేలాద్రిరావు, చినసూరన్నగారు, రామారాయనింగారు, వెంకట నరసారాయణింగారు, అధికారం చేసిన మీదట తత్పుత్రులయిన వెంకట సుందరారాయనింగారు ఈపరగణాకు అధికారం చేస్తూ వున్నారు. — —

కైఫియ్యతు ము॥ పెల్లూరి తాలూకా వినికొండ ఈగ్రామం కరణాలు -- ద్ట్రబల్ సూరపరాజు వెల్లూరి పాపరాజు యిచ్చె మెండవారు వ్రాయించి:

పూర్వం తెలుగు రాయుడు ప్రభుత్వం చేస్తూ వుండగా ఈ స్థలం అరణ్యంగా వుండినం
దునకు ఈ అరణ్యం ఛేదించి గ్రామం యేర్పరచి ఈ గ్రామం కాలాతెన త్రికోటీశ్వరస్వామి వారికి చిత్ర
శాలు పెట్టి .. గల నిమిత్తం అగ్రహారంగాయి [illegible] గనుక గ్రామానికి [illegible]
నికవి [illegible] బాపన కొన్ని సంవత్సరములు కోటీశ్వర స్వామి వారికి అగ్రహారంగా జరిగినది.
తదనంతరం [illegible] వెలుగులయిన కృష్ణదేవరాయలు విజయనగ
రమందు రత్నసింహాసనారూఢులయి పృథ్వీ సామ్రాజ్యం చేయుచుండి ఈ గ్రామం [illegible] పల్లభా
సరుడికి అగ్రహారంగా యిచ్చి వుండగా వారు అగ్రహారం అనుభవిస్తూ వుండి ఈ గ్రా
మానికి తూర్పున ఆలయం కట్టించి కేశవ స్వామి వారిని ప్రతిష్ఠ చేసి ఇనాం [illegible]
ములు నడిపించినారు ఇప్పుడు జనులు వాడుకోవడం [illegible]
తేటగా నికి వాడుకొంటూన్నారు. వెలమలయిన వారి అధికారం అయిన పిమ్మట రామరాజు
వారు పరగణా జమా అధికారం చేస్తూ వుండగా మలరాజు వెంకట నరసింహ
మరాజు వారిని సాధించి యీ పరగణా కుదిరిన [illegible]
కాని అధికారం చేస్తూ ఈ గ్రామం బస్తీ చేసి, సదాపతిరావు [illegible] వారికి
51 కేంద [illegible] కొన్ని సంవత్సరములు మొఖాసా అనుభవించినారు
మలరాజు వెంకట నరసింహారావు గారి అధికారం వచ్చిన [illegible] గ్రామానికి
భైబ అయినందున [illegible] శ్రోత్రియం నిర్ణయించి [illegible] వారికి
ఇచ్చినారు గనుక ఈ వరకు వారున్ను అనుభవిస్తూ వున్నారు.

దిమ్మ్యాధికారము. — పూర్వం తెలుగురాయుడి [illegible] కేశవస్వా
మివారి దేవాలయం శిలమయిన [illegible] గ్రామానికి తూర్పు
న తెలతి [illegible]

౫౮. పృథ్విల్రాయవేము—.

౫౯. శైవక్షేత్రము మంథెనపులూరు పరగణాలో వినుకొండకు మున్పాతిక మైళ్ళు సరా-
రు వ్యత్యస్తముగా నుండునది తాలూకా రాజా మల్రాజు వేంకటగుండారావు సరి.
దేశముఖు మన్నెవారు స్నానము మహారాజ షస్తీ.. . . . . . . .

పూర్వం ఇది బహుళ అరణ్యంగా వున్నందున ఆప్రదేశమందు పద్మ సరస్సు అనే
కమలములతో బహుకర మాణిక్యంగా వుండునని తక్కెత తత్తీరమందు తపస్సు పూనా
సంపన్నుడయిన నటువంటి అగస్త్య మహామునులు సాంబశివుని గురించి యేకాగ్రచి
త్తంతో తపస్సు చేసినందున ఆ యీశ్వరుడు స్వయంవ్యక్తముగా స్వేతలింగోద్భవస్వరూ
పంగా ప్రత్యక్షమాపినందున అగస్త్యులు సంతోషించి ప్రతిష్ట చేసి అగస్త్యేశ్వరుడని పేరుపె
ట్టి ఆ సరస్సులో వుండబడిన టువంటి కమలముల చేతను సదాశివుని పూజిస్తూ అనే
క ఋషిగణాస మేతముగా ఈ స్థలమందు నివాసం చేసినారు. కృత త్రేత ద్వాపరయు
గములు అతిక్రమించి కలియుగం సంప్రాప్తమయి యాలక్ష్మీరవిక్రమ శకంబులగ
తించి శాలివాహన శకం ప్రవేశమయిన తర్వాత విజయ యాదవ మొదలైన జైనరాజులు
ప్రభుత్వం చేసేటప్పుడు ఈ అరణ్యం నరికి గ్రామం కట్టి సాపులూరు అనే పేరు పెట్టినారు.

తర్వాత కుళోత్తుంగ మహారాజు ప్రభుత్వమునకు వచ్చి శాలివాహనశ
కం ౧౦౩౭ సంవత్సరంలగాయితు ౧౦౭౨ సంవత్సరం వరకు ప్రభుత్వం చేసి పూర్వం అగ
స్త్య మహాముని ప్రతిష్ట చేసిన దివ్యలింగమునకు కాద్వి ఆలయం కట్టించి కొన్ని వృ-
త్తులు యినాం ఇప్పించి ప్రభుత్వం చేస్తూ వుండగా తురు పుగీసము. . . గజపతిసిం
హాసన ప్రస్థానమైన గణపతి మహారాజు కృష్ణాతీర భూములకు వచ్చివున్నంతట్లో వారి దక్షి
ణ మహాప్రధానులు అయిన గోపరాజు రామన్నగారు శాలివాహనశకం ౧౧౭౦ అను

సేటి రక్తాక్షినామ సంవత్సర భాద్రపద బహుళ ౩ం సోమవారం సూర్యగ్రహణ కాలమందు కృష్ణ వేణీ తీరమందు ధారాగ్రహీతం పట్టి బ్రాహ్మణోత్తములకు గ్రామమిరాశి శాసనములు వ్రాయించియిచ్చేయడల శాసనములు వారికి వశిష్ట గోత్రులయిన పావులూరి పెద్దిరాజు [illegible] భారద్వాజ గోత్రులయిన మద్దుల పింగ్గరాజుకు ... హరిదౌ విశ్వామిత్రులయిన శ్రీవత్స గోత్రుడయిన ప్రహ్లాద పాపరాజుకు కుంటుమ్మూరు సంప్రతుల వారికి మిరాశి భాగాలు నిర్ణయించి ఇచ్చినారు గనుక తదారభ్య తద్వంశీకులయిన వారు అనుభవిస్తూ వున్నారు. సదరహి గజపతి మహారాజు వంశస్థుడయిన కాకతి ప్రతాపరుద్రదేవ మహారాజులుంగారి ప్రభుత్వం శాలివాహన ౧౧౯౯ శకం వరకు జరిగిన మీదట ౧౨౦౦ శకం లగాయతు ౧౨౯౯ శకం వరకు రెడ్లు బలవంతులయి ప్రభుత్వం చేస్తూ వుండగా, తిరిగి గజపతి సంస్థానవస్థులైన లాంగూల గజపతి రెడ్లను జయించి ప్రభుత్వం చేస్తూ వున్నవుండి గ్రామానకు ఈశాన్య భాగమందు కోట పెట్టించి పూర్వం గ్రామానకు వున్న సరస్సు కాలాంతర వర్షం చేత నుండిపోతే ఆ సరస్సు తవ్వించి విస్తారం కాలను చేయించి తమ [illegible] పేటగా వసతి చేయించి ఈ గ్రామంయందు చూచిన అరకోసెడు దూరం వున్నతంగా వుండే మెట్టు బాజాలు [illegible] పట్టం చేయించి ప్రభుత్వం చేసే కాలమందు ఈ స్థలానకు పెదకాపు అయిన తాళ్లూరి వారికి దుర్విష్ణు స్థలం కట్టించి ప్రతిష్ఠ చేయించగా నకు వక విప్రవరుండే యించి సంప్రోక్షణాదేంచు వేసెనని విచారించినందున ఆ రాత్రి భగవంతుడు ఇతని స్వప్నమందు వచ్చి దేవు కట్టించిన స్థలానకు తూర్పు భాగమందు పుట్టలో వుద్భవించి వుభయ నాంచారుల సమేతంగా వున్నాను. ఆ వల్మీకం తవ్వించి తీయించి నే వు కట్టించిన స్థలంలో ప్రతిష్ఠ చేయమని చెప్పినందున ఆ కాపు ఈ ప్రకారంగా వున్నందుకు ప్రభావం అనుభవిస్తేగాని నేను ప్రతిష్ఠ చేయను అని అన్నందున శ్రీస్వామివారు అతని [illegible]

61 న్నీ నీకు పుట్టెడు క్షీరములు పశువుల మంద నుంచి పితక పద్ధతి తెప్పించి పుట్టలో పో
యిస్తే నీకు దృష్టం అవుతానని ఆనతిచ్చినందున ఆమ- నాయుడు మేలుకాంచి భగవం
తుడు స్వప్న దృష్టంగా ప్రసన్నమయినందుకు సంతోషించి మనాయుడు ఉదయకాలమం
దు తన ఇంటి దగ్గర నుంచి పుట్టెడు పాలు పట్టుక పోయి వల్మీకంలో పోసినందున స్వ
ప్నంలో చెప్పిన ప్రకారం వల్మీకం విచ్చి శ్రీ చెన్నకేశవస్వామి వారు ఉద్భవయినారు. వారు
లో కూడా దృష్టమైయుండినందున ఆ వల్మీకం తవ్వించి శ్రీస్వామి వారిని తీసుకవచ్చి ఆయ
కట్టించిన స్థలమందు ప్రతిష్ఠ చేసి సకల ఉత్సవములు జరిగించి నిత్య నైవేద్య దీపారాధ
నలకు సార్వకాలం జరిగేటట్టుగా గ్రామానకు ఈశాన్య భాగమందు పశ్చిం దుకుంబళ్ళ
బాలం ఖండ్రికె లాం సూలగజపతి వారిచేత యిప్పించి ఆ ఖండ్రికెను నాళ్ల మాలల
రాతి శాసనాలు సంపాదించినారు.

ఇది వరకు ఆ శాసన స్తంభములు వుండి వున్నవి. సదరహీ మాంకినేడు
పైన వ్రాసిన హేతువుల వల్ల నుంచి పుట్టపాలమాకినేడు అనే సార్థక నామముచేత ప్ర
సిద్ధి పొందినాడు. ఈ ప్రకారం శ్రీ ఉద్భవయములు ఈ స్థలమందు వుండబట్టెందున నిత్యో
త్సవ, పక్షోత్సవ, మాసోత్సవ, సంవత్సరోత్సవములు జరిగేటట్టు కట్టడి చేసినందుక.
సదరహీ గజపతి అధికారం మొదలుకొని వడ్డెర సాల్టు కప్రభుత్వములు జరిగినవె
నుకున్ కొత్తాలూకా ఆదినములలో గుంటుపల్లి భాస్కరుని వారి పరంగా అధికారం జరిగిన.

తదనంతరం తురకాణ్యం ప్రబలుతూ [struck through] పాదుశహాలు దేశ
ముఖు దేశపాండ్యా వారిదాలు యేపరచి అధికారం చేసేయదల ఈ పరగణా వట్టా
జు వారి జమీందారీలో వచ్చినందున మట్రాజు సూరన్నగారు ప్రభుత్వకాలమందు ఈ గ్రామం
లో వుండుకున్న శ్రీ అగస్త్యేశ్వరస్వామి, శ్రీ చెన్నకేశవస్వామి వార్లకు లో [illegible]

సం॥ జరుగుతూవున్న నృత్యములు మొదలాయిన ఆమూలాధికారములలో జరగకపో
62 యినందుకు మనవాళ్ళు శ్రీ అనంతపద్మనాభస్వామివారికిన్ని శ్రీ చెన్నకేశవస్వామివారికిన్ని
వేరుగా రెండు స్థానములు, రెండింటికి 3 మూడు గ్రామములు ఇనాములుగా వదులు వ్రాయించియి
వుంచి ఉత్సవములు మొదలైన కైంకర్యములు జరిగించినారు. వీరి తరువాత వుండు
రామరాయనింగారు, వేలాద్రిరాయనింగారు, సూరన్నగారు. రామరాయ
నింగారు, వేంకటనరసయ్యగారు, తమ ప్రభుత్వములో జరిగించినారు. —

రామరాయనింగారి కొమారుడైన పెదకొండారాయనింగారు ప్ర
భుత్వం చేస్తూవున్నంతలో వేంకటనరసరాయనింగారి కొమారుడైన వేంకటగుం
డారాయనింగారు తాలూకా సగపంచుకొనిరి గనుక ఆ సొవులూరు పెదగుండారా
యనింగారి వంతులో వచ్చినందున గ్రామంలో వుండే శ్రీ అనంతపద్మనాభస్వామివారికిన్ని చె
న్నకేశవస్వామివారికి అర్చనాది కైంకర్యములు జరిగిస్తూవున్నంతలో స్వస్తిశ్రీ గత్రిషసవి
శ్వావసు సంవత్సరంలో మహాశేషరాయ జగ్గారెడ్డి ఫౌజుదారుడు తరఫున చిల్లనుగు వేంకట
నారాయణ అనే మోఘర్షదు ఈ తాలూకా బిత్రి వ్యవహారస్థులై వుండే దేవబ్రాంహ్మ
ణమాన్యాలు మొదలైనవాటికి చాలా వేధ దేశి పరగణాలంతా... దుర్దేశ చేయుచున్న
గ్రామస్తులు దగా.... లో మంగళవేట పోయిచినా నాతాలూకాలో వుండియున్నందున దే
వస్థలాలకు అర్చనాది కైంకర్యములు జరగక అంతర్యపడె గనుక ఆ సమయమందు చోరు
లు ఆలయములు తలుపులు పగలగొట్టి ఆభరణములు మొదలైనవి దోచుకొనిపోయి నతర్వా
తను ఆలయంబందు కొబస్తుతప్పి పోయినందున పూర్వం పుట్టుపాల మొక్కేదెంకావద్ద
ములో ప్రసన్నమయిన శ్రీ చెన్నకేశవ విగ్రహం ఎత్తుకపోయినారు॥ —

తదనంతరం గుండారాయనింగారు నిష్టూరంబుగ గ్రామప్రభుత్వం...

స్న ౧౨౦౩ ఫసలీ ఆనంద నామసంవత్సరములో గ్రామస్థులు కొత్తలంబాడు చేయించి శ్రీ
ఉత్సవ విగ్రహం పుట్టుపాలు మాకి నీరుకాక చింతలచేత మలిపించిన చెన్నకేశవ విగ్రహాం మధ్య
మేట్టు - - - - స్థాపన చేసియుండగా ఆవిగ్రహాల్ని మూలస్థానమందు ప్రతిష్ఠచే-
యించిరి గనుక పూర్వప్రకారంగా నిత్యనైవేద్య దీపారాధనలకు జరిపించి శుభకృతు
సంవత్సరం లగాయతు దుందుభి సంవత్సరం వరకు అధికారం చేసిన తర్వాత కోతా-
లూరాకు రాజా వేంకటసుందరరాయనింగారు ఆధిపత్యం వహించినందున తదారభ్యా ఇ
ది వరకు వారి ప్రభుత్వం జరుగుతూ వున్నది॥—.

శ్రీ స్వామివారికి మామూలుగా జరుగుతూ వుండే ఉత్సవములు—

౧ - సంవత్సరాది పండుగ -
౧ - శ్రీరామనవమి - - - -
౧ - - గోకులాష్టమి - - - -
౧ - - తొలి ఏకాదశి - - - -
౯ - - నవరాత్రములు - - - -
౧ . కార్తీక శుగాలు - - - -
౧ - మకర సంక్రాంతి - - -
౧ - - శివరాత్రి - - - - -
౧౬ - - - ~~[illegible]~~

కి మొత్తం సంవత్సరంకు ఉత్సవములుకు—
మ ౧౭ - - - ఖర్చు..

—గ్రామంలో పండే సస్యములు-

౧ - - - జొన్నలు - - -
౧ - - - వరిగెలు - - - -
౧ - - - వేలు. - - - -
౧ - - - శనగలు - - - -
౧ - - - కందులు - - - -
౧ - - ఉలవలు - - -
౧ - - ఆళ్లు - - - -
౧ - - కొఱ్ఱలు - - -
౧ - - - సజలు - - - -
౧ - - ఆముదాలు - - -
౧ - మిరియపుకాయలు.
౧ - - పొగాకు —.

మ౧౹౦ బెల్లం ...... ౧ ... మినుములు -

వీ౧౹౦ నెయ్యి .... ౧ ... తండెలు ..

గార-.

వీ౹౪౦ .. మందు .... ౪౦౧ వకలు ...

వీ౹౪౦ .. నూనె .... ౪౧ .. సాంబ్రాణి -.

౧౦ .. ఆకులు ... మ౧౧౦ - మండె రావకుసనలు —.

వీ౦౪౦. అవసరమైనవేన్నానకూకాబ్బరి. మ - ౪౦. దివిటీలకుచమురు ఉద్యోగాము

మ౦౪౦. కళావంతులకు — ౪౦౪ కీర్తనభాగవతులు చిన్నరకి -.

ఈప్రకారంగాను వేశేషపులకు జరుగుతూవున్నది ము ము౹ — ...

64. శ్రీచన్నకేశవస్వామివారిదేవాలయందగ్గరరాజులక్ష్మికమ్మవారు ఆలయంవుంటిన

న్నందున ఆయనకు జరుగుతూవున్నది॥ శ్రీ అగస్త్యేశ్వరస్వామివారికి జరుగుతూవున్నది-

౧౪౦. ౧-

కరగా ౪౪ పావులూరివేగ్రాజువారు ౪ పావులూరు రూబాకి రాజువారు ౪ చికటరాజు

అప్పయ్యవారు ౪ మద్దులూరికల్లవరాజువారు ... వేగ్రాజువారు ౹ — ...

65. శ్రీ షష్ఠియన్నయమ ౪ అల్లూరుసరాలరు నిజాంపట్నం ఇలాకేరాజావారి

రెడ్డిజగన్నాథబాబు స్న ౧౨౨౦ సఫసలీ మజుకూరికరుణలుయల్లాపు)

గడె .. మయ్యలు. అప్పంచుళూర్త ప్లయ్యకరి సుబ్బరాజువెయద్దైనవారుక్షాయిబి

ద్రవి

పూర్వత్రేతాయుగమందు అత్రిమహాము తీర్థయాత్రాపరుడై దివ్యదేశ

ములున్న విన్నమహానది సాగరసంగమములందు స్నానంచే స్నూరాశింధూంతరమునకు

వచ్చి ఇకటదడుపాస్తిచేసినందున విష్ణులక్ష్మిముతానరిశంహాస్వరూపముతోటివా

దీచూపి ముందుక్షేత్రంలో దివ్యదేశంతానున్నది. నాపునన్నుప్రతిష్ఠచెయ్యమని ఆనతి

రూపి

చ్చిరి తానుబింబమైనందున అత్రిమహాముని సంతసించి శ్రీస్వామివారిని (ప్రతి)

ని బహుదినములు అనేకఋషిగణసమేతముగా ఇక్కడవాసం చేసి పూజిస్తూవచ్చినా
రు. గనుక ఆత్రేయపురమని స్థళము పేరొస్తూంచి చెప్పబడ్డది॥.

తదనంతరం త్రేత ద్వాపరయుగములు అతిక్రమించక లియుగం ప్రాప్త
66. మయి యిదులుధిష్ఠిర విక్రమ శకంబులు గడచిన తరువాత. కలికాల చోళకాలమందు
పుట్టిన కులోత్తుంగచోళ మహారాజునా లిహావాహనం ౧౦౩౬ శకం మొదలుకొని రా
జ్యం చేస్తూ వుండి తుంగభద్రానదీ తీరమందున్న వుండే దివ్యస్థళాలకు అగ్రహారములు మొ
దలయిన వృత్తులు ధారాదత్తం చేసి అనేక దేవతా ప్రతిష్ఠలు చేసి ఆకాలమందు
... బహు అరణ్యముగా వుండును గనుక ప్రస్తుతనామంగల అల్లూరు ఈ అరణ్యము
ధ్యమందు కొన్నిపల్లెగా వుండెను గనుక రాజు సముద్ర స్నానం నిమిత్తం ఈ పల్లె మీదుగా వచ్చి
తే గొట్టాకాష్ఠజలసమృద్ధిగల స్థళమని అరణ్యం ఛేదించి బ్రాహ్మణులు సృష్టి చేసి యిద్దరు అల్లూర
మ్మ అనే శక్తి నాక పాదకింద భూగతమై వుండే ఆరాత్రి రాజుకు కలలో వచ్చి నీకట్టించే గ్రామం
నా పేరు బెట్టి నా కొరకు గుడికట్టించి నన్ను ప్రతిష్ఠ చేసి ఉత్సవములు జరిగించుమని నేను గ్రా
మదేవరను అయి నీవు చేసిన ప్రతిష్ఠలు కాపాడుతూ వుంటాను. అని తాను వున్న స్థళం చె
ప్పెను గనుక రాజు ఆదే ప్రకారం తాను కట్టించిన గ్రామానకు అల్లూరు అనే పేరుబెట్టి ఆస్థ
ళమందు వున్న అల్లూరమ్మ అనే శక్తిని గ్రామదేవరగా ప్రతిష్ఠ చేసినాడు.

గనుక తదారభ్య అల్లూరు అనే నామాంకితం వహించి వచ్చె. తదనంత
రం కృష్ణలో మంచి శతానగరపురం దిని పామర్లూరు దగ్గర వున్న తుంగభద్రలో నుం
67 చి వచ్చే- ఈ పు సముద్రగామిని గా కుండా ఈ గ్రామానకు పశ్చిమభాగం ప్రస్తుత
నామంకల కల్ పాలెం అప్పుడు నెలకు దుడు గనుక ఆ వూరి ఉత్తరం గర్వు దగ్గర నుంచి
ప్రస్తుత నామంగల ఖాజు పాలెం విస్తరించి అప్పుడు వెంపాడు గ్రామం

డేది గనుక. అందుకింద శివారుగా వుండేది గనుక అది గాలి పాళెం తిప్పలింగా పశువుల
మందలుగాల్ మందలు వుండి చాలాపాడి గలిగినందున వెన్నవాడ అనే పేరు వచ్చినది
ఆ ఆ పాళెం దక్షిణం గట్టుకు అర్ధకట్టగా పోయింది పంటకాలువగానుంది
పరిచి ప్రభుత్వం చేస్తూ వుండగా, గజపతి సింహాసనస్థుడైన గణపతి మహారాజు
నెల్లూరు సీమ ఆఖరు వరకు దేశములు ఆక్రమించి చోళరాజును పలాయనం చేసి
రాజ్యం తన వశీకృతం చేసుకొని ప్రభుత్వం చేసే యెడల వారి దగ్గర రాయరాజులు మన్నె
వారు ప్రధానులై వుండి సాలివాహన శకం ౧౨౩ అగునేటి రక్తాక్షి సంవత్సర భాద్ర
పద బహుళం సోమ వారం సూర్యోపరాగ పుణ్య కాలమందు కృష్ణవేణీ నదీ తీరమందు ధారా
శ్రోత్రం పట్టిస మస్తమైన నియోగులకు వైదికులకు గ్రామ కరణీకపు మిరా
సీ సనదులు వ్రాసి యిచ్చే సమయమందు యీ అల్లూరుకు నరసరాజుకు అనే త్రి
68 శాఖ నియోగికి యల్లాప్రగడ కృష్ణంరాజు అనే ఆరువేల నియోగికి సాసనం సంప్ర-
తులవారికి కరణీకములు యిచ్చి కొన్ని దినములు ప్రభుత్వం చేసిన మీదట వీరి వంశ
స్థులైన కుమారకాకతీయ ప్రతాపరుద్ర గజపతి వారి ప్రభుత్వం ౧౨౮౭ సంవత్సరం వరకు ప్ర
భుత్వం జరిగెను గనుక ఆ దినములలో చలక్షేత్రి వేంకటాద్రి గారికి ఆ సీమ అధికార
ములో వుండి వున్నారు. గనుక వారికి స్వప్నలబ్ధంగా శ్రీలక్ష్మీ నృసింహస్వామి వారు
దైవ యిచ్చి వేమవరకం యందు పాల వృక్షం చాయను గోక్షీరం ఆరగిస్తూ అనేక వత్స
రములనుంచి ఈ ఆశ్రమం యందు మహాక్షి వాక్ప్రబోధితుడనై ఇక్కడ వున్నాను.

నీవు ఇంత నుంచి నాకు ఆలయస్థలం కట్టి వైభవాదులు జరుపు
ని భగవతాజ్ఞ అయిన గనుక ఆదేశ ప్రకారం ఆయన వచ్చి వల్మీక శోధన చేయిం
చి గనుక చేసినంతల్లో ప్రసన్నులైరి గనుక మహాసంతోషించి నటువంటి వారై—

ఈస్వామివారికి శ్రీఆలయమందు నేంద్ర ప్రవేశి సకలోత్సవాదులు చేస్తూ కొంతకాల కట్టించి స్వామివారికి పెట్టి సకలవుత్సవాదులు చేస్తూ కైంకర్యనిమిత్తమై గ్రామం ఇచ్చి, వగైరం సమర్పించినారు, ఈస్వామివారిసన్నిధానమందు ఇనాం నేలబడా
౬౯ నకు వధ్యులతిమ్మప్పు ఇచ్చే విషయము వున్నదినిర్ణయించినారు॥—

ఆయన కొంతకాలం తిరువారాధనచేశి తనకొమార్తెను నల్లూరు అంయవారప్పకు ఇచ్చి వారంచేశి ఈస్థలం అర్చకత్వమునకు బాధ్యులచేశి నారు. తదాప్రభృతి అర్చకులైన వషువంటి నల్లూరువారు పరంపరాగ అనుభవిస్తూవున్నారు. తదనంతరం లాంగూల గజపతి రెడ్లనుజయించి దినదిన ప్రవర్ధమానమై శాలివాహనం ౧౨౦౦ శకం మొదలుకొని గజపతినిజయించి పెదవేమారెడ్డిప్రభుత్వం లభించియుతు వీరభద్రవేమారెడ్డిగారు ప్రభుత్వం సమైరాదర పరంపరా ఆరుగురు రెడ్లు శాలివాహనం ౧౨౦౦ మొదలుకొని శాలివాహనం ౧౩౨౯ శకంవరకు నూరు సంవత్సరములు ప్రభుత్వం చేశిరి।—.

తదనంతరం లాంగూలగజపతిరెడ్లనుజయించి కటకంమొదలుకొని ఉదయగిరిపర్యంతరం గిరిదుర్గములు అన్నిసాధించి ప్రభుత్వంచేసినాడు దరిఅతనివంశస్థులైన కపిలేశ్వర గజపతి, విద్యాధరగజపతి, కరి మొదలయినవారు అధికారంచేసినతరువాత పురుషోత్తమదేవగజపతి మహారాయలవారి అధికారములో సర్వేపల్లి తిమ్మారెడ్డిగారికి ఈదేశం ప్రభుత్వం ఇచ్చిరిగనుక శాలివాహనం ౧౪౧౪ సం॥ వరకు దేశం అతని ప్రభుత్వంలో జరిగినది॥ తదనంతరం వీరభద్రగజపతిరావుగారు శాలివాహనం ౧౪౪౯ శకమందు పట్టాభిషిక్తుడై శాలివాహనం ౧౪౩౭ వరకు ౧౮ సంవత్సరములు రాజ్యంచేశెను। సదరహి సంవత్సరములకు తిమ్మారెడ్డి

పరంగానే అధికారం జరిగినది. తరువాత నరపతి సింహాసనస్థుడైన కృష్ణదేవ మహా
రాయలు కోలతూర్పు దేశములు సాధించి వీరభద్రరాయనిం దేశం వశక్తతం చేసుకొ
ని సమస్తమైన గిర్విస్థలాలకు అగ్రహారం ఖండికెలు ఇచ్చినా శాలివాహనం ౧౪౩౦ వరకు
మొదలుకొని శాలివాహనం ౧౪౫౧ సంవత్సరం వరకు ౨౧ సంవత్సరములు ప్రభుత్వం
జరిగినది. ఆపిమ్మట సదాశివదేవమహారాయలుగారు విజయనగరమందు సింహా
సనారూఢులై పృథ్వీపాలనే చేయగా రామరాజయ్యగారు దండనాయకులై ప్ర
-- చ్చునా శాలివాహనం ౧౪౬౬ శకం మొదలుకొని ౧౪౮౭ సంవత్సరం వరకు ౨౧-
౧౦ సంవత్సరములు రాజ్యపాలన చేసిన మీదట రామరాజయ్యగారు సర్వాధికారులై ౧౪౮౭ శకము
లగాయతు ౧౪౯౪ శకం వరకు ౭ సంవత్సరములు ప్రభుత్వం చేసినారు — — —

తదనంతరం ౧౪౯౪ శకం మొదలుకొని స్వస్తి ౧౦౨౧ ఫసలీ వరకు ఈ దేశం తుర
కాణ్యం ప్రబలమాయె గనుక జమీదారులు దేశముఖు దేశపాండ్యా మజుమదారు మొద
లయిన బారా మస్సద్దీ వెలందాలు నియమించి సర్కారు సముతు బందోబస్తు ప్రవృత్తి
మిల్లపరంగా మతివిభరాం పాదుశహారి ఆములు లగాయతు సుల్తాన అబ్దుల్లా
తానీషా అలంగీరు -- పాదుశహారి ఆములు పర్యంతరం స్వస్తి ౧౦౨౧ ఫసలీ లగాయతు
హైదరాబాదు మూ-- -- జుదారు మూలంగా వసూలు ఇస్తూ జరిగించినారు. నిజాము
ద్దీ-- పాదుశహారి అధికారం అయిన తరువాత తిమ్మభూపాల పట్నానికి నిజాం
పట్నం అని పేరుపెట్టి పట్నం బస్తీ చేసి పెదపల్లి. పెరరిక మూడు సముతులకు
పట్నం కింద చెల్లేటట్టు చేసి నిజాం పట్నం సర్కారు అని తన ఖాలిసా తాలూకాగా వుంచు
కునే గనుక వారి తరపున జమాలుఖానుడు అనే ఫౌజుదారుడు ఈ సర్కారు వసూళ్ళు
తు చేస్తూ వుండే దినములలో నుమజ్జు కూరిలో

తవ్వించిన పంటచెరువు కట్ట విస్తరించి స్థిర / ష్టవరద వచ్చి బహుప్రవాహంతో తనుకట్టని
71 ల్బ్యకమ గట్టికల్ల పాలెం కింద దిగ యేరుపడి సముద్రగామిని అయినందున పొళ్ళుందారు
డు చెర్వుప తనను వీరువుండేలాగున వసది విచారించి మధ్యను వున్న బిడారు దిబ్బమీ
దుగా పడమర చాయ జలపోత మేరకు అంచేటుట్టు గాంభీరోబ్బస్సునా కట్టు పోయించి
నారు గనుక చెరువునకు ఆగి వుండి ఫలితములోకవచ్చినది--.

తదారభ్య జమాలు కట్టు అనే పేరు వచ్చినది. జమాలుగా నడుచెరు
వు మరమ్మతునిమిత్తం చెరువుకింద పండిన -- పుట్టికి గింజా. నిర్ణయించేసే-
అందువల్ల వచ్చిన ఖావజు--- ప్రతిసంవత్సరం కట్టు మరమ్మతు చేసేలట్టు మా
ఘూలు యేర్పరచినారు. గనుక తదారభ్య అది జమాలు కాజురుగుతూవు
న్నది. అంత్యకులో వయినం లక్ష్మినృసింహస్వామి వారి ఆలయం భిన్నమయినం
దున వక ఆది సర్పం స్వామిదగ్గర ప్రవేశించి వుండినందున దర్శన స్పర్శనాదుల
కు భయంలో అర్చకులు అర్చనాదులకు, పరిచారకులు ఆలయములోకి పోకు
డా వున్నందున ఈగ్రామంలో వున్న వరతాలు యల్లాప్రగడ వారికి కుత్తివారికి ఆ
72 చార్యులు అయి వున్న కందాళం రామప్ప అయ్యవాలుగారు గోదావరి తీరమందున
నుంచి శిష్యసంచారం నిమిత్తం వచ్చి వంత్యల్లో ఈస్థల ఉపద్రవం తెలిసి వారి తప
ప్రభావముచేతను ఉపద్రవ నివారణం చేసి యీస్థలానికి స్థానాచార్యత్వం
వహించి గ్రామంలో వున్న చౌదరులు, మెండువారు, ఉప్పుటూలు వైశ్యాలను శిష్యులు
చేసుకొని ౧౧ నిజాంపట్న ప్రతాపం స్యూడైన నాళం గుర్విశెట్టి అనే కోమటి శ్రీస్వా
మివారి దేవాలయం జీర్ణోద్ధారం చేసినందున సర్కారు జమీందారు అయిన సూ
రానేని వెంకటపతి రాయనింగారు ఈయనకు మారుతైన నాయన్నగారు ఉత్సవము

లకు వపతిజరిగించిన పిమ్మట తత్పౌత్రుడైన వెంకటపతిరాయనింగారు ప్రభుత్వానకు
వచ్చి-ఈగ్రామంవారికి. ఇతుక్కలో వుండేదిగనుక శాలివాహనశకం ౧౬౧౩ శకం స్వం---
షసలిలో కందాళం వేంకయ్యా చార్యులగారికి ఈగ్రామానకు పశ్చిమభాగమందు-
క్షేత్రం ఇరువైకుంచల్లు భూమిమాన్యం ఇచ్చి ఆభూమికి సంవత్సరం పనిచెల్లో
పునర్లో(త్రి)యం నిర్ణయించినారు। సనదులువ్రాయించినారు।—.

శ్రీస్వామివారికి కుం౧కి పల్లం కుం౧౦ మెరక ౫లం కుం౧౦ వెరశు
౨ కుంచల్లు స్వామివారికి స్థానాచార్యులైన కందాళ రామప్పఅయ్యవారాలగారికి కుంచ
73. ఉం౧౦లు-ఈ కొరకమందు శిష్టా బెల్లంభొట్లు పల్లము ౧౦ యిచ్చి నవర్తకు మంచి చంద్రప్ప
అనేగ్రామపురోహితుడికి మెరకకుం౧౪౦ పల్లంకుం౧౦ ఇచ్చినారు। శ్రీకారం ఈశ్వరభొట్లు
గారికి పల్లంకుం౧౦ పాతికయిచ్చి స్వామివారి భజంత్రీలకు మెరక కుం౧౪ ఉభయం వెరశి
కుం౧౪ం రెండుకుంచల్లముత్యాతిలకిన్ని మాన్యములు యిప్పించి సదరహి షసలి గాయతు స్వం౧౨
షసలివరకు ఇరువైనాలుగు సంవత్సరములు ప్రభుత్వం చేసినారు।

తదనంతరం వారి జ్ఞాతిన్నైన పొట్టెన్నగారు పరాసువారి వలంద్దా
సుకాని స్వం౧౬౧౩ లగాయతు ప్రభుత్వానకు వచ్చి కొండూరు వేంకటాచార్యులగా
రికి కుం౧౪ కుంచల్లగరువు యిచ్చి సదరహి ఫసలిమొదలుకొని స్వం౧౬ షసలివరకు
ఆయిదుసంవత్సరములు అధికారంచేసినారు। ఇటు పిమ్మట పైన వ్రాసిన వేంకటపతి
రాయనింగారి కొమారుడు వెంకన్నగారు స్వం౧౧౭ం షసలిలో మహారాజశ్రీ హుంఫ్రీవారి
కి ఈదేశములకు ప్రభుత్వం వచ్చినదిగనుక వారి ఆమల్దారీచేత తన తండ్రి తాతలకున్నా
త్రుడై నిజాంపట్నం సర్కారు రుసూము వరాలు బలమక్తా గ్రామాలు ఏలేటువంటి గ్రామా
ములలోను కొండూరు రమణాచార్యులుగారికి స్వం౧౨౦ షసలిలోను పల్లంపాతిక

పాలం యిచ్చినారు. స్న ౧౧౭౦ ఫసలీలోను శిష్టా గురువంభొట్లగారికి పల్లం పాతిక,
మెరకపాతిక వెరశి కుంచెడున్నర ఇనాం యిచ్చిరి. రంగావఝుల వేంకటాచలంగారికి పల్లముపాలం
లోకులకి పర్యాయపు ఇనాము, ఇనాము వెరశి కుం౧౹౨ పద్ధతులుగు వేసాలు-
14 ఇనాము యిచ్చి సదరహీ ఫసలీలగాయతు స్న ౧౧౭౩ ఫసలీ వరకు నాలుగు సంవత్స
రములు ప్రభుత్వం చేసినారు. తరువాత నరసయ్యనకు కుమారుడైన అయ్యన్నగారు స్న
౧౧౭౪ ఫసలీలగాయతు స్న ౧౧౭౬ ఫసలీ వరకు మూడు సంవత్సరములు ప్రభుత్వం చే
సిన తరువాతను. తదనంతరం వీరి జ్ఞాతి అయిన వెంకయ్యగారు స్న ౧౧౭౭ ఫసలీ
లో ప్రభుత్వానకు వచ్చి స్న ౧౧౭౮ ఫసలీలోను కందాళం గోపాలాచార్యులు అయ్యవారలగా
రికి మెరకవేసాలు కుం౧౹ పల్లపుపాలం కుం౦౹౦ పాతిక, వెరశి కుం౦౹౦ ముప్పాతిక మేడూరు
నరసింహాచార్యులవారికి మెరక కుం౦౹౦ పల్లం కుం౦౹౨ పరక వెరశి కుం౦౹౨. కాంత్రకాంద కృష్ణ
మాచార్యులవారికి పల్లం కుం౦౹౦ మెరకపాలం కుం౦౹౦ ఇచ్చినారు. సూరత్రాల నరసింహాచా
ర్యులవారికి వర్స కుం౦౹౦, కళావత్తి వేదాసానికి పల్లం పాతిక ఇచ్చినారు. వెరశి కుం౨౹౨
కెం యుకుంచెడ్లున్నర వేసాలు ఇనాము యిచ్చి సదరహీ ఫసలీ మొదలుకొని ౧౧౮౦ ఫసలీ
వరకు లో తొమ్మిది సంవత్సరములు ప్రభుత్వం చేసెను.—

తర్వాతను వీరి జ్ఞాతి అయిన వెంకట్రాయనింగారు స్న ౧౧౮౬
ఫసలీలో ప్రభుత్వానకు వచ్చి బచ్చుపేట శ్రీ వేంకటేశ్వరస్వామివారికి పల్లము కుం౧౹౦
అరకుంచాల మాన్యం యిచ్చి సదరహీ ఫసలీ మొదలుకొని స్న ౧౧౯౧ ఫసలీ వరకు ఆరు సం
వత్సరములు ప్రభుత్వం చేసినారు. తదనంతరం స్న ౧౧౯౨ ఫసలీలోను సదరహీ వేంక
15 ట్రాయనింగారు మొహాసి గిరి చేసినందున కుంపిణీ వారు వెంకట్రాయనింగారిని
చెదకలుచేసి జ్ఞాతి అయిన మల్లారాయనింగారి నిజమీందారి వెయ్యాలొ-

యుంచినారు. గనుక సదరహీ షసలీ మొదలుకొని స్న౧౧౯౬ షసలీవరకు అయిదుసంవత్సరములు బలు ముక్తా అనుభవించినారు. తరువాతను స్న౧౧౯౭ షసలీలోనుబలు ముక్తాజప్తి వేసుకొని మల్లారాయనింగారికి లవనసు నిర్ణయించినారు.॥

గనుక సదరహీ షసలీలగాయతు స్న౧౨౧౧ షసలీవరకు పదహారుసంవత్సరములు కుంఫిణీవారు కయేటీపరంగా అమానియ్యతు చేసుకున్నారు. స్న౧౨౧౨ షసలీ సంవత్సరములో కుంఫిణీవారు తాలూకా యాంబువేశివంగున రాజా వాశిరెడ్డివేంకటాద్రినాయుడు బహద్దరు మన్నె సుల్తాను గారు కొని ఖరాజు పాళెంలో గ్రామం వారు నివాలయింకోట్ల సింని త్స్సైవేర్పబిపాంథనలు జరగగలందులకు పల్లము సమెరకను కుంఘుం ముఖ్తాతికి ఇనాము యిచ్చినారు. సదరహీ షసలీ మొదలుకొని స్న౧౨౨౧ షసలీవరకు అఖ్తారంబేశినారు. తరువాతను స్న౧౨౨౬ షసలీలగాయతు ఇప్పటికి అమ్మల్లపరంగా అమానీ వహా మీఙ్లియ్యతు జరిగించుకుంటూ వున్నారు.॥

76 కైఫియ్యతు ము. ఉదుసుపల్లి తాలూకె బలువూరు పాహుణ్ణలాకే, రాజా వాసూరు వేంకటనరసింహరావు బైనరు జమీందారు సర్కారు ముత్తర్జిజా గ్తనగరు స్న౧౨౨౮ షసలీ ముజుకూరికరణాలు ఉదుసుపల్లి రాయుడుశేషంరాజు వ్రాయించినది.-

ఈగ్రామానకు పూర్వం నుంచి ఉదుసుపల్లి అనేపేరు వున్నది. గజపతిసింహాసనస్థులైన గజపతి మహారాజులుంగారు శాలివాహనం ౧౦౭౬ శకం మొదలుకొని ప్రభుత్వం చేశేటప్పుడు వీరిదగ్గర మహాప్రధానులైన గోపరాజు రామన్నగారు శాలివాహనం-౧౦౭౭ శకమందు ప్రభువు దగ్గర దానం పట్టి సమస్తమైన నియోగులకు గ్రామకరణీకపు రాశీలు నిర్ణయించినప్పుడు ఈగ్రామానకు వెలనాడు కౌండిన్యస గోత్రులైన తిక...

రెండవ భాగముగా మిరాశీ యిచ్చినారుగనుక తదాది మొదలుకొని ఆదుకు పల్లివారు
కే అభిధానంచేతను అనుభవిస్తూవుండి వారి తన గోత్రులైన మోచర్లవారికి చిన్నదా
న్నియిచ్చి వివాహంచేశి తనమిరాశీలోపల ౧ భాగం దౌహిత్రం యిచ్చి మరిన్ని కొన్నిదిన
ములకు భారద్వాజగోత్రీకులైన దుగ్గివారు అనే వారికిన్ని చిన్నదాన్నియిచ్చి వివాహం
77 చేశినవారై వరికి కరణీకం భాగం దౌహిత్రం యిచ్చినారుగనుక సదరహి తిక్కరాజు సంత
తివారు పదుమూడు వీసాలున్ను, మోచర్లవారికి పరక, దుగ్గివారికి వీసం, వెరశి పదహారు
వీసాలు ఉభయులు అనుభవిస్తూవున్నారు. వర్ధిరెడ్డి కర్ణాటక ప్రభుత్వములో నాలవా
హనం ౧౫౦౦ శకం వరకు జరిగిన తరువాత తను మొగలాయిప్రభుత్వము వచ్చెనను
హాదుశహలు సరాయిబారా ముస్తర్ద్ పేరాదాలం నిర్ణయించి సర్కారుస ముతులు
తోనే పేలు ప్పుడు కొన్నా మంగలి -- రుస ముతులో దాఖలు చేశిస ముతుళ్లిలు
చాదలుకోదేశ పాండ్యాలు పరంగాబహుదినములు హమీ మాన్యం యిస్తూ జరిగించుకున్నారు
స్త ౧౬౨౨ శుస లో నవాబు మఖ్తార సుబ్బా సుబహద్దరు సచేత్త
కట్టేగారు కొండవీటిశీమ వగైరాదు వంత్తులు చేశి మిరాశీదారులకు పంచిపెట్టియిరుగు
కొన్నా మంసర్కారు మజుందారుడైన మాదూరు వెంకటన్నపంతులువారి వంతులుచి
లిటా లోటి పాటి ఠాలుకా లో దాఖలు అయినదిగనుక సదరహి శాలివాహనం --
౧౬౨౮ శకమందు మజుకూరి కాపు అయినది. -- మాదిరముగాప్పు అనే అతను గ్రా
మానకున్నైరుతి మూలను విష్ణుస్థలం కట్టించి శ్రీ వేణుగోపాలస్వామివారిని ప్రతి
ష్ఠచేశి ఈ స్వామివారిని పూజించడానకు పరాశుర్గంవారు అనే వైష్ణవసున్ని
వర్ణయించి మరిన్ని ఈ కరణంలో గ్రామస్థుల అద్దగడ... సదరహి వేణుగో
78 పాలస్వామివారి ఆలయానకు పశ్చిమభాగమందు శ్రీ వీరభద్రస్వామివారికి ఆలయం

కట్టించి భద్రకాళీసమేతంగా స్వామి వారిని ప్రతిష్ఠచేసి ఆరెప్పులనే వర్ష్యాన్ని నిర్
యించి ఈ స్వామి వారల్ని నిత్యనైవేద్యారాధనలకు చేసిన వసతులు ఇనాములు నిత్య
నైవేద్యానకు శ్రీవేణుగోపాలస్వామి వారికి కుం ౧౦, శ్రీ వీరభద్ర స్వామి వారికి కుం ౧౦, అ
రకుంచాలు - . ముల్ - లు కు ౧ - - . సాలినా వచ్చేపండుగలు దర్శారాధనలు వగై
రాలకు యిచ్చి - - - శ్రీవేణుగోపాలస్వామి వారికి, ఆంజనేయస్వామి వారికి ఎ౧౪౦
శ్రీ వీరభద్రస్వామి వారికి ఎ౧౪ రు - ఎ౧౦౪ పదివరహాలు ము - - . ఈప్రకారంగా
ఆ మాని వ్యవహారములలో పాకములు నిర్వయించినారు. గనుక ఆప్రకారంగా జరుగు
తూ వున్నది. పైన వ్రాసిన వెంకన్న పంతులు, అప్పాజీపంతులు, వెంకటరాయనింగారు,
వెంకటకృష్ణనింగారు, నరసన్నగారు సన్ ౧౧౧౯ ఫసలీ వరకు ప్రభుత్వం చేసిన త
రువాత వెంకటకృష్ణనింగారు ప్రభుత్వమునకు వచ్చి సదరఫొష్ట ఫసలీలగాయతు.

79 పుటలో వ్రాయలేదు - . . . . .

౮౦। కైఫియ్యతు మౌజె దగ్గుబాడు పరగణా వినుకొండ తాలూకా తప్పట్టు॥
ఇలాకే రాజూరు రాజా వెంకటగుండారావు జమీందారు సర్కారు
ముర్తుజానగరు. సన్ ౧౨౨౭ ఫసలీ మజుకూరి కరణాలు.

దగ్గుబాటి వెంకటాద్రి బుద్ధరాజు రామన్న మొదలైనవారున్నా యిచ్చిన
పూర్వం అరణ్యంగా వుండగా వక గొల్లవాడు యీ స్థలానికి వచ్చి, గొల్లనమందవే
సుకొని పొలంగా తెంపరచుకొని కుటీరములు యేర్పరచుకొని వుంటూ వుండగా వారికి శ్లేష్మ
రోగము వచ్చి దగ్గుతూ వున్నందున ప్రజలు దగ్గువాడు అనే నివాణ్ణి అనుకుంటూ వున్నారు గ
నుక ఆ నామధేయం చేత ఆ దిగ్గాదిగానికి గ్రామం బస్తీ అయి దగ్గుబాడు అనే వారికి అయినది.
గజపతి సింహాసనస్థులైన గణపతిదేవమహారాజులు యేలుబడిలో వారి వద్ద వుండే మ

81 మహాప్రధానుడైన గోపరాజు రామన్న సమస్తమైన నియోగులకు గ్రామ కరణీకపు మిరాశీలు
నిర్ణయించే యెడల ఈగ్రామానకు కాశ్యప గోత్రులైన ప్రథమశాఖులైన దగ్గుబాటివా
రి సంప్రతి ౧. భారద్వాజ గోత్రులైన బుద్ధరాజు వారి సంప్రతి ౧. న్ను ఈరెండు సంప్రతులు
ఇంటికి దగ్గుబాటివారు, యాజ్ఞవల్కులు, బుద్ధరాజు వారు ఆరవేల నియోగులు, వీరి
కి మిరాశీ నిర్ణయించి యిచ్చినారు. గనుక తద్వంశీకులు అనుభవిస్తూ వున్నారు.

తదనంతరం చోళరాజు దేశం ఆక్రమించుకొని రాజ్యం చేస్తూ వుండే
యెడల దళవాయి మల్లినేడు అనే అతను ఈగ్రామాన విష్ణుస్థలం కట్టించి, చెన్నకే
శవస్వామి, గోపాలస్వామి అనే రెండు విష్ణుమూర్తులను వక దేవాలయములో నే ప్రతి
ష్ఠ చేశి, చోళవంశ రాజుకు పుణ్యముగాను దళవాయి మల్లినేడు ప్రతిష్ఠ చేసినట్టు
లమని ఈదేవాలయం ముందు వుండే ధ్వజస్తంభం మీద లిఖింప చేశి వున్నది.

తదనంతరం రెడ్లు దేశం ఆక్రమించుకొని ప్రతాపరుద్రదేవమహారాయ
లను జయించి దేశం ఏలుతూ వుండగా అప్పట్లో ఈగ్రామం కాపు కరణాలు మజుకూ
82 రికి ఉత్తరం శివాలయం కట్టి సిద్ధేశ్వర స్వామి అనే లింగమూర్తిని ప్రతిష్ఠ చేశి నైవేద్యా
పారాధనలు జరగడలందులకు కుంచల మాన్యం పొలం ఇచ్చినారు గనుక ఇదివరకు జరు
గుతూ వున్నది. శాలివాహనం ౧౭౦౦ వరకు వడ్డెరెడ్డిక నాయకప్రభుత్వములు జరిగిన
